www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 202 శనివారం 14 - 12 - 2024 ఎడిటర్ : పి. జయరాం పేజీలు : 8 వెల : 4

## పేదలకు ఇందిరమ్మ గృహాల మంజూరులో అధికారులు సర్వేను వేగవంతం చేయాలి



3

## తెలుగు రాష్ట్రాల్లో వానలు

తొలిఅడుగు, న్యూఢిల్లీ బంగాళాఖాతంలో ఈ నెల 15 నాటి మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా శనివారం నాటికి ఉపరితల ఆవర్తనం విస్తరించే సూచనలున్నాయని.. ఆదివారానికి ఇది అల్పపీడనంగా బలపడుతుందని పేర్కొంది. అల్పపీడనంగా మారిన తర్వాత 48 గంటల్లు పశ్చిమ-వాయవ్య దిశగా పయనిస్తూ తమిళనాడు తీరానికి చేరువవుతుందని పేర్కొంది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 16న ఏపీలోని నెల్లూరు, ప్రకాశంతో

2



## మోకాళ్లపై నడిచి భూ సమస్యపై నిరసన



తొలిఅడుగు, భోపాల్: ఒక రైతు కుటుంబం వినూత్నంగా నిరసన తెలిపింది. భూ సమస్య పరిష్కారం కోసం మోకాళ్లపై నడిచారు. డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం వద్ద ఈ మేరకు నిరసన చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని దేవాస్

2

# జైల్లో పుష్పరాజ్

- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అరెస్టు
- బెయిల్ వచ్చినా అల్లు అర్జున్ విడుదల వాయిదా!
- 14 రోజుల రిమాండ్ విధించిన న్యాయస్థానం
- చంచల్‌గూడ జైలుకు.. హైకోర్టుకెళ్లిన నటుడు
- అల్లు అర్జున్ అరెస్టుతో దేశవ్యాప్తంగా సంచలనం

తొలిఅడుగు, హైదరాబాద్ : సినిమాలో ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ పోలీసులకు చిక్కకుండా సవాలు విసిరే పుష్పరాజ్.. నిజ జీవితంలో మాత్రం జైలుకు వెళ్లాల్సి వచ్చింది. వెండితెరపై 'తగ్గేదేలే' అంటూ మేనరిజం ప్రదర్శించిన నటుడు చట్టం ముందు తగ్గాల్సివచ్చింది. తన సినిమా ప్రీమియర్ షో చూసేందుకు థియేటర్‌కు స్వయంగా వెళ్లి.. తొక్కిసలాటలో ఓ మహిళ మృతికి కారణమయ్యారన్న ఆరోపణలపై నమోదైన కేసులో సినీ నటుడు అల్లు అర్జున్‌ను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. అనంతరం ఆయనను కోర్టులో హాజరుపరచగా.. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. అయితే ఆ వెంటనే హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసినా.. ఆ పత్రాలు సకాలంలో జైలుకు చేరకపోవడంతో అల్లు అర్జున్ విడుదల వాయిదా పడింది. కోర్టు ఉత్వర్వులు అప్‌లోడ్ చేసేసరికి రాత్రి 10.30 గంటలు

2




## గుకేశ్‌కు 5 కోట్ల క్యాష్‌ప్రైజ్ ప్రకటించిన సీఎం స్టాలిన్



**తొలిఅడుగు,** చెన్నై: ఫిడే ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్ గెలిచిన దొమ్మరాజు గుకేశ్‌కు.. 5 కోట్లు క్యాష్ ప్రైజ్ ఇవ్వనున్నట్లు తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రకటించారు. సింగపూర్‌లో జరిగిన వరల్డ్ చెస్ టోర్నీలో.. గుకేశ్ విశ్వవిజేతగా నిలిచిన విషయం తెలిసిందే. భారత గ్రాండ్‌మాస్టర్ గుకేశ్‌తో

2

## చట్టం ముందు అందరూ సమానులే





తొలిఅడుగు, హైదరాబాద్ : ప్రముఖ హీరో అల్లు అర్జున్ అరెస్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిస్పందించారు. ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. అల్లు అర్జున్ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. "ఇందులో నా జోక్యం ఏమీ ఉండదు" అని స్పష్టం చేశారు. చట్టం ముందు అందరూ సమానులే అని.. చట్టపరమైన ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. తొక్కిసలాటలో ఒకరు చనిపోయిన నేపథ్యంలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అలాగే నటుడు మోహన్ బాబు విషయంలో కోర్టు ఉత్తర్వులున్నాయన్నారు. అలాగే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై సీఎం మాట్లాడుతూ..

2

## అల్లు అర్జున్‌కు ఒక న్యాయం.. చంద్రబాబుకు ఒక న్యాయమా


బన్నీ అరెస్టుపై నిలదీసిన కేఏ పాల్



తొలిఅడుగు, హైదరాబాద్ : సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడంపై ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ స్పందించారు. వెంటనే అల్లు అర్జున్‌ను విడుదల చేయాలని.. లేకపోతే రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం

2

## టీచర్‌ను కత్తితో పొడిచిన స్టూడెంట్



తొలిఅడుగు, లక్నో: కాలేజీకి మొబైల్ ఫోన్లు తెచ్చిన విద్యార్థుల నుంచి టీచర్ వాటిని స్వాధీనం చేసుకున్నాడు. ఒక జూనియర్ ఇంటర్ విద్యార్థి దీనిపై కక్షగట్టాడు. మూడు రోజుల తర్వాత కత్తితో దాడి చేసి ఆ టీచర్‌ను పొడిచాడు. తీవ్రంగా గాయపడిన ఆయన మెడికల్

2

## మోహన్‌బాబు కేసులో దర్యాప్తు ముమ్మరం

- జర్నలిస్టుకు మోహన్‌బాబు క్షమాపణలు

తొలిఅడుగు, హైదరాబాద్ : మోహన్‌బాబుపై నమోదైన కేసుకు సంబంధించి రాచకొండ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇప్పటికే సాంకేతిక ఆధారాలు సేకరించిన పోలీసులు.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కాగా, మోహన్‌బాబు పరారీలో ఉన్నారని, అయన కోసం ఐదు ప్రత్యేక పోలీస్ బృందాలు గాలిస్తున్నాయనే వార్తలు

2



## అమెజాన్ భారీ విరాళం

తొలిఅడుగు, న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జనవరి 20వ తేదీన అమెరికాకు 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి భారీగా విరాళాలు

2





# మోకాళ్లపై నడిచి భూ సమస్యపై నిరసన

మొదటిపేజీ తరువాయి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఖతేగాన్ గ్రామానికి చెందిన లక్ష్మణ్ అనే రైతు, తన భార్య ముగ్గురు పిల్లలతో కలిసి దేవాస్‌లోని డిప్యూటీ కలెక్టర్ కార్యాలయానికి శుక్రవారం చేరుకున్నాడు. తన వ్యవసాయ భూమిలోకి వెళ్లకుండా, పంట పండించకుండా పొరుగు రైతు అడ్డుకుంటున్నట్లు ఆరోపించాడు. కాగా, అధికారులకు ఈ సమస్య గురించి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని రైతు లక్ష్మణ్ విమర్శించాడు. డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం వద్ద తన కుటుంబ సభ్యులతో కలిసి మోకాళ్లపై నడిచి నిరసన తెలిపాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మరోవైపు జిల్లా డిప్యూటీ కలెక్టర్ ప్రియా చంద్రావత్ ఈ సంఘటనపై స్పందించారు. పొరుగువారిపై సివిల్ కోర్టులో కేసు వేసిన ఆ రైతు ఓడిపోయినట్లు తెలిపారు. అయితే అధికారులను అక్కడకు పంపి సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తానని ఆమె హామీ ఇచ్చారు.

# అల్లు అర్జున్‌కు ఒక న్యాయం.. చంద్రబాబుకు ఒక న్యాయమా

మొదటిపేజీ తరువాయి తనకు వచ్చి హక్కుతో కోర్టులో రేపు ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేస్తానని హెచ్చరించారు. ఈ మేరకు ఒక వీడియోను రిలీజ్ చేశారు. తొక్కిసలాట జరిగిందని అల్లు అర్జున్‌ను అరెస్టు చేశారు సరే.. చంద్రబాబు పొలిటికల్ ర్యాలీలు నిర్వహించినప్పుడు ఎంతోమంది చనిపోయారని.. అప్పుడు ఆయనపై చర్యలు ఎందుకు తీసుకోలేదని కేఏ పాల్ ప్రశ్నించారు. నెల్లూరు జిల్లా కందుకూరులో చంద్రబాబు ర్యాలీ నిర్వహిస్తే 8 మంది మరణించారు.. గుంటూరులో ముగ్గురు చనిపోయారు.. గోదావరి పుష్కరాల సమయంలో చంద్రబాబు స్టంట్ చేసినప్పుడు తొక్కిసలాట జరిగి 23 మంది చనిపోయారని గుర్తుచేశారు. అప్పుడు చంద్రబాబును పోలీసులు అరెస్టు చేశారా? ఆయన్ను స్టేషన్‌కు తీసుకొచ్చారా? ఆయన్ను విచారించారా? అని నిలదీశారు. పవర్ పొలిటికల్ లీడర్‌ల విషయంలో ఒకలా.. సాధారణ ప్రజలు, నటుల విషయంలో మరొకలా వ్యవహరిస్తారా? అని కేఏ పాల్ మండిపడ్డారు. వెంటనే అల్లు అర్జున్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆయన్ను రిలీజ్ చేయాలని.. ఎందుకు అరెస్టు చేశారో చెప్పాలని కోర్టును ఆశ్రయిస్తానని హెచ్చరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం తనకు వచ్చి హక్కుతో కోర్టులో రేపు ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేస్తానని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం.. పొలిటికల్ కరప్షన్‌ను అంతం చేద్దామని పిలుపునిచ్చారు.

# అర్జున్ అరెస్ట్‌పై సీఎం రేవంత్ ఏమన్నారంటే

మొదటిపేజీ తరువాయి క్యాబినెట్ విస్తరణపై ఎలాంటి చర్చ లేదన్నారు. ఓవైపు సీరియస్‌గా పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇంకో వైపు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయన్నారు. క్యాబినెట్ విస్తరణ జరగాలంటే పీసీసీ చీఫ్, డిప్యూటీ సీఎం, ముఖ్యనేతలతో చర్చలు జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# గుకేశ్‌కు 5 కోట్ల క్యాష్‌ప్రైజ్ ప్రకటించిన సీఎం స్టాలిన్

మొదటిపేజీ తరువాయి ఫోన్‌లో మాట్లాడారు సీఎం స్టాలిన్. వరల్డ్ టైటిల్ సాధించిన గుకేశ్‌ను ఆయన మెచ్చుకున్నారు. డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ చేసిన సూచనను స్వీకరిస్తున్నట్లు సీఎం స్టాలిన్ తెలిపారు. చెస్ టైటిల్ విజేత గుకేశ్‌కు 5 కోట్ల క్యాష్ ప్రైజ్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. 18 ఏళ్ల వయసులోనే చాంపియన్ అయ్యాడు గుకేశ్. ఆ టైటిల్‌ను అందుకున్న అతిపిన్న వయస్కుడిగా అతను రికార్డు సృష్టించాడు.

# జైల్లో పుష్పరాజ్..

దాటిపోవడంతో ఆయనను శనివారం ఉదయం విడుదల చేస్తామని జైలు అధికారులు ప్రకటించారు. దీంతో రాత్రంతా ఆయన జైల్లోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. కాగా, అల్లు అర్జున్ అరెస్టు దగ్గర్నుంచి రాత్రి విడుదల వాయిదా పడేదాకా రోజంతా హైడ్రామా నడిచింది. ఆయన అరెస్టు రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

తెల్లవారితే పుష్ప-2 సినిమా విడుదలవుతుందనగా.. ఈ నెల 4వ తేదీ రాత్రి హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో ప్రీమియర్ షో వేయడం, ఆ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో దిల్‌సుక్‌నగర్‌కు చెందిన రేవతి(35) మృతి చెందడం, ఆమె కుమారుడు శ్రీతేజ్ (13) అపస్మారక స్థితికి చేరుకొని చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. వీరితోపాటు తొక్కిసలాటలో మరికొంత మందికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనకు థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యంతోపాటు.. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రీమియర్ షో వీక్షించడానికి హీరో అల్లు అర్జున్ రావడం



కూడా కారణమని పోలీసులు భావించారు. ఈ మేరకు ఆయనపై 105 (హత్య కిందకు రాని ప్రాణ నష్టం ), 118(1) (ప్రమాదకరంగా వ్యవహరించడం, వేరే వ్యక్తులు గాయపడేందుకు కారణం కావడం) రెడ్‌విత్ 3(5), నాన్‌న్ బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసి ఏ11గా చేర్చారు. అల్లు అర్జున్ నేరుగా థియేటర్‌లోకి వెళ్లకుండా, బయట క్రిస్టల్ హోటల్ నుంచి ఓపెన్ టాప్ కారులో అభిమానులకు అభివాదం చేసుకుంటూ రావడంతో ఒక్కసారిగా వందలాది అభిమానులు ఆయనవైపు చొచ్చుకొని రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ కేసులో దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు.. ఇటీవల థియేటర్ భాగస్వామి ఎం.సందీప్, మేనేజర్ నాగరాజు, బాల్కనీ ఇన్‌చార్జి విజయ్ చందర్‌లను అరెస్టు చేశారు. కేసులో ఏ11గా ఉన్న అల్లు అర్జున్ శుక్రవారం ఇంట్లోనే ఉన్నట్లు తెలుసుకున్న చిక్కడపల్లి పోలీసులు 11:30కు జూబ్లీహిల్స్‌లోని నివాసంలో అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో అల్లు అర్జున్‌తోపాటు ఆయన తండ్రి అల్లు అరవింద్ సైతం పోలీసుల కారులోనే మధ్యాహ్నం 12:30కు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.

**- గంటపాటు విచారించి స్టేట్‌మెంట్ రికార్డు..**

అల్లు అర్జున్‌ను పీఎసలోకి తీసుకువెళ్లిన తర్వాత ఎవరినీ లోనికి రాకుండా పోలీసులు గేట్లు మూసివేశారు. డీసీపీ ఆకాంక్ష్ యాదవ్, ఏసీపీ రమేష్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ ఆధ్వర్యంలోని బృందం సుమారు గంటపాటు ఆయనను విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఓవైపు ప్రశ్నిస్తూనే రిమాండ్ రిపోర్ట్‌ను తయారు చేశారు. మధ్యాహ్నం 1:30కు అల్లు అర్జున్‌ను అరెస్టు చేసినట్లు పోలీసులు ప్రకటించారు. 'పుష్ప అరెస్టు' అంటూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ కావడంతో అభిమానులు పెద్ద ఎత్తున చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఆయన్ను చూసేందుకు అభిమానులతోపాటు.. స్థానిక ప్రజలు ఎగబడ్డారు. దాంతో ఆ ప్రాంతమంతా అభిమానులతో కిక్కిరిసిపోయింది. అల్లు అర్జున్‌ను విచారిస్తున్న క్రమంలో ఆయన తండ్రి అల్లు అరవింద్, సినీ నిర్మాత దిల్ రాజు, అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డిని మాత్రమే లోపలికి రానిచ్చారు. ఆయన సోదరుడు అల్లు శిరీష్, కోల శ్రీకాంత్ అనే స్నేహితుడు పీఎసకు చేరుకోగా వారిని పోలీసులు లోపలికి అనుమతించలేదు. దీంతో వారు వెనుదిరిగి వెళ్లిపోయారు. కాగా, మధ్యాహ్నం 2:15 గంటలకు అల్లు అర్జున్‌ను వైద్య పరీక్షల నిమిత్తం పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ రాజు ఆధ్వర్యంలో బీపీ, షుగర్, కొవిడ్ వంటి వైద్య పరీక్షలు పూర్తయిన అనంతరం భారీ బందోబస్తు నడుమ 3:10 గంటలకు నాంపల్లి కోర్టుకు తీసుకొచ్చి మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. సుమారు 45 నిమిషాలపాటు ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం సాయంత్రం 4:00 గంటలకు అల్లు అర్జున్‌కు 14 రోజులు రిమాండ్ విధిస్తున్నట్లు ప్రకటించింది. అల్లు అర్జున్‌ను నాంపల్లి న్యాయస్థానంలో హాజరుపరిచిన క్రమంలో హైదరాబాద్ అడిషనల్ సీపీ విక్రమ్‌సింగ్ మాన్ కోర్టులోనే ఉండి పోలీస్ భద్రత, బందోబస్తును పర్యవేక్షించారు.

# టీచర్‌ను కత్తితో పొడిచిన స్టూడెంట్

మొదటిపేజీ తరువాయి కాలేజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మిహిన్‌పూర్వాలోని నవయుగ్ ఇంటర్ కాలేజీలో మొబైల్ ఫోన్లు నిషేధించారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల కిందట ఇంగ్లీష్ టీచర్ రాజేంద్రప్రసాద్ క్లాస్‌లో విద్యార్థులను చెక్ చేశాడు. మొబైల్ ఫోన్లు తెచ్చిన వారి నుంచి వాటిని స్వాధీనం చేసుకున్నాడు. ఆ తర్వాత మొబైల్ ఫోన్లను ఆ విద్యార్థులకు తిరిగి ఇచ్చేశాడు. కాగా, ఉపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ చర్యపై కొందరు విద్యార్థులు ఆగ్రహించారు. గురువారం ఒక స్టూడెంట్ క్లాస్‌లో ఆ టీచర్‌పై కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ఆ టీచర్‌ను తొలుత స్థానిక ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం జిల్లా మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. మరోవైపు తనను కత్తితో పొడిచిన విద్యార్థికి మరో ఇద్దరు సహకరించినట్లు ఉపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ ఆరోపించాడు. ఆయన కుటుంబం ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. విద్యార్థి దాడికి వినియోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. మిగతా ఇద్దరు విద్యార్థుల పాత్రపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# అమెజాన్ భారీ విరాళం

మొదటిపేజీ తరువాయి అందుతున్నాయి. ఇప్పటికే మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్.. ట్రంప్‌కు 1 మిలియన్ డాలర్లు అంటే రూ.8.3 కోట్లు విరాళంగా ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ జాబితాలోకి ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ వచ్చి చేరింది. ట్రంప్ ప్రమాణ స్వీకార నిధికి అమెజాన్ 1 మిలియన్ డాలర్లు విరాళం ఇచ్చేందుకు సిద్ధమైంది. అంతేకాదు కంపెనీ తన ప్రైమ్ వీడియో సర్వీస్‌లో కార్యక్రమాన్ని కూడా ప్రసారం చేయనున్నట్లు అమెజాన్ ప్రతినిధి గురువారం తెలిపారు. ఇందుకోసం అమెజాన్ మరో 1 మిలియన్ డాలర్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే వారం అమెజాన్ వ్యవస్థాపకులు జెఫ్ బెజోస్. ట్రంప్‌తో సమావేశం కానున్నట్లు తెలుస్తోంది.

# మోహన్‌బాబు కేసులో దర్యాప్తు ముమ్మరం

సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మోహన్‌బాబును అరెస్టు చేయడానికి పోలీసులు జల్‌పల్లిలోని ఆయన నివాసానికి వెళ్లగా.. అక్కడ మోహన్‌బాబు లేరని, ఆయన కోసం పోలీసులు గాలిస్తున్నారని వార్తలు వెలువడ్డాయి. దీనిపై పహాడీషరీఫ్ పోలీసులను వివరణ కోరగా.. అలాంటిదేమీ లేదని, ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉందని, విచారణ ముగిసిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని స్పష్టం చేశారు.

**- జర్నలిస్టుకు మోహన్‌బాబు క్షమాపణలు**

జర్నలిస్టుపై దాడికి పాల్పడిన ఘటనపై మోహన్‌బాబు మరోసారి స్పందించారు. గాయపడిన జర్నలిస్టుకు క్షమాపణలు తెలియజేస్తూ ఎక్స్‌లో శుక్రవారం పోస్టు పెట్టారు. ఓ లేఖను కూడా విడుదల చేశారు. 'జర్నలిస్టు సోదరుడికి బాధ కలిగించినందుకు చాలా ఆవేదనగా ఉంది. ఆ రోజు దాదాపు 50 మంది వ్యక్తులు ఇంట్లోకి వచ్చారు. నేను సహనాన్ని కోల్పోయాను. ఈ గందరగోళం మధ్య మీడియా ప్రతినిధులు అనుకోకుండా వచ్చారు. ఓ జర్నలిస్టుకు గాయం అయింది. ఇది చాలా దురదృష్టకరం. క్షమించమని



హృదయపూర్వకంగా కోరుతున్నా. గాయపడిన జర్నలిస్టు కోలుకోవాలని కోరుకుంటున్నా' అని మోహన్‌బాబు పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో వానలు

పాటు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. 17న కోస్తా, రాయలసీమలో పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని.. మరికొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని చెప్పింది. ఇటీవల బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన విషయం తెలిసిందే. ఆ తర్వాత తీవ్ర అల్పపీడనంగా మారి.. బలహీనపడింది. ఇక తెలంగాణలో రాగల వారం రోజుల పాటు వాతావరణం పొడిగా ఉంటుందని వాతావరణశాఖ పేర్కొంది.

# అల్లు అర్జున్ అరెస్టును ఖండించిన హరీష్ రావు



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 13 : సినిమా కోసం వెళ్లి తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. దీనికి అసలు కారకులు, రాష్ట్ర పాలకులే చర్యలు తీసుకోవలసింది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పైనే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి బ్రదర్స్ వేధింపుల వల్లే చనిపోతున్నా అని సూసైడ్ లెటర్ రాసి సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్య చేసుకుంటే రేవంత్ బ్రదర్స్ ని ఎందుకు అరెస్టులు చేయరు అని ప్రశ్నించారు. రేషన్ కార్డు నిబంధనల వల్లే, రుణమాఫీ కాక ఆత్మహత్య చేసుకుంటున్నా అని సూసైడ్ లెటర్ రాసి మేడ్చల్ వ్యవసాయ కార్యాలయం వద్ద సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకుంటే కారకుడైన రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేయరు. అరెస్టు చేయాల్సి వస్తే ముందు రేవంత్ రెడ్డి సోదరులను అరెస్టు చేయాలన్నారు. ఏడాది పాలనలో రైతులను బలిగొన్నందుకు ఎవరిని అరెస్టు చేయాలని ప్రశ్నించారు. చట్టం అల్లు అర్జున్ విషయంలోనే కాదు ఎనుముల రేవంత్ రెడ్డి అండ్ బ్రదర్స్ విషయంలోనూ స్పందించాలన్నారు. చట్టం ఎవ్వరికీ చుట్టం కాకూడదని అన్నారు.

# ఘనంగా రాజా-శ్యామల యాగం

**- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**




తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 13 : తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి శ్రీవేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి గుట్టపై రాజాశ్యామల యాగాని బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ .సంగీత శ్రీనివాస్ యాదవ్ దంపతులు వేద బ్రాహ్మణోత్తములతో నిర్వహించారు. వేద పండితులు గూడ యాదగిరి నరసింహయ్య శర్మ, శ్రీనివాస మూర్తి, మురళి శర్మ,శరత్ చంద్ర శర్మ ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేకంగా అభిషేకం చేసి, రాజ్యశ్యామల మాతాకి పూజ నిర్వహించారు. అనంతరం వేద పండితులు సంగీత శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తో రాజశ్యామల యాగాన్ని చేయించారు. వేద పండితులు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తో పాటు సంగీత శ్రీనివాస్ యాదవ్ ను వేద బ్రాహ్మణులు ఆశీర్వచనం అందించారు. వేద పండితులు,గ్రామస్థులు ,భక్తులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లలో నిరుపేదలకు తొలి ప్రాధాన్యం

**- ఇందిరమ్మ ఇంటి కోసం ఎవరికి ఒక రూపాయి ఇవ్వొద్దు, ఎవరైనా డబ్బులు అడిగితే మాకు తెలియజేయండి**

**- సిద్ధిపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్**



తొలి అడుగు, చిన్నకోడూరు, డిసెంబర్ 13 : రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు తుంకుంటా నర్సారెడ్డి, సిద్ధిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ గార్ల ఆదేశాల మేరకు సిద్ధిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అధికారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా అజ్జు యాదవ్ మాట్లాడుతూ ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గనికి 3500 ఇందిరమ్మ ఇళ్ళను ప్రభుత్వం కేటాయించింది.ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే ఇప్పుడు జరుగుతుందని,ఈ సర్వే ఈ నెల చివరి వరకు జరుగుతుందని అన్నారు.ఈ సర్వేలో ఎవరి పేర్లు లేకున్నా ఆందోళన చెందవద్దని,తదుపరి విడతలో అర్హులైన దరఖాస్తుదారులందరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని అన్నారు.కావున గ్రామ ప్రజలందరూ ప్రభుత్వ ఉద్యోగులకు సహకరించి సరైన సమాచారాన్ని అందించాలని కోరారు.ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని మీ దగ్గరకు వచ్చి డబ్బులు అడుగుతే మా దృష్టికి తీసుకురావాలని కోరారు,ఎవ్వరికి ఒక రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు దుగ్యాని వెంకట స్వామి,చిక్కుడు కవిత,గాలిపల్లి నర్సయ్య, చింతల రాజు యాదవ్, కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బైరోజు రమేష్, కొట్టే సతీష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజవ్వ, ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నాల మల్లేశం, గ్రామ పంచాయతీ సిబ్బంది తిమ్మాపురం శ్రీనివాస్, దానబోయిన సంపత్,గాలిపల్లి లక్ష్మణ్,గాలిపల్లి రమేష్,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను పర్యవేక్షించిన

**- జిల్లా ఉపాధ్యక్షుడు మంద పాండు**



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 13 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ అదేశాల మేరకు చేపట్టిన సర్వేలో ఇంచార్జి పూజల హరికృష్ణ అదేశాల మేరకు సిద్దిపేట మున్సిపాలిటీ 13వార్డులో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పాల్గొనడం జరిగింది. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు మంద పాండు మాట్లాడుతూ... ఇండ్లు లేని ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ కళ నెరవేరుతుందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తుందని అన్నారు. ప్రతిపక్ష నాయకులు సీఎం రేవంత్ రెడ్డి పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని అన్నారు. ఈ రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చి మార్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మంధ పాండు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండీ నిజాముద్దీన్ వంగరి బాలరాజు మరియు కాంగ్రెస్ నాయకులు ఇబ్రహీం, రజాక్ , ఖాజా పాషా ఇత్తర కాంగ్రెస్ నాయకులు పాల్గొండం జరిగింది.

# అంతర్జాతీయ కరాటే పోటీల్లో బంగారు పథకాలు:

**- అభినందించిన ఎస్ఐ వెంకటేష్**

తొలిఅడుగు, అమనగల్, డిసెంబర్ 13 : అమనగల్ మండల కేంద్రానికి చెందిన సోను కరాటే అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రణవి, దీక్షిత, శ్రవంతి, పింకీ, అరుణ, అస్మిక, హిందు, పల్లవి, గాయత్రి, నిహారిక, జస్విక 11 బంగారు పతాకాలు, వైశాలి, అశ్విని సిల్వర్ 3 పతకాలు సాధించి ప్రతిభ కనబరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేష్ విద్యార్థులను, సోను కరాటే అకాడమీ మాస్టర్ సోను లను అభినందించి సన్మానించారు.




# ఆంజనేయ స్వాముల ఇరుముడి కార్యక్రమం:

**- అమనగల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు డా . పత్యనాయక్**

తొలిఅడుగు, డిసెంబర్ 13 అమనగల్ : అమనగల్ మండలం ఎర్రబిక్య తండా హనుమాన్ దేవస్థానం స్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 41 రోజు మాల ధరణ చేసి భక్తి శ్రద్ధలతో ఆంజనేయ స్వామి కి పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న అమనగల్లు బిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు డా "పత్యనాయక్ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి,పంతు,మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, సోషల్ మీడియా ఇంచార్జ్ గణేష్ నాయక్,సోమ్లా నాయక్, పాండు నాయక్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకంతో ప్రజలకు మేలు




తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 13 : నంగునూరు మండల్ వెంకటాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం కింద పౌల్ట్రీ సేడ్ కు భూమి పూజ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ రావు ఈజీఎస్ స్టాఫ్ టెక్నికల్ అసిస్టెంట్ కనకరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందబోయిన తిరుపతి యాదవ్ కరుణాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదిరులు పాల్గొనడం జరిగింది.

# అక్షర స్కూల్ లో ఆగత్స్య పౌండేషన్ ఆధ్వర్యంలో సైన్స్ ఎగజీబిషన్:




తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 13 : తలకొండపల్లిలో జిజ్ఞాస – 2024 సైన్స్ ఎక్సిబిషన్ ను అగత్స్య ఫౌండేషన్ సహకారంతో , పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర కిసాన్ సెల్ డి .మోహన్ రెడ్డి , మార్కెట్ కమిటి డైరెక్టర్ అజీమ్ , సీనియర్ జర్నలిస్ట్ లు విష్ణు, వెంకట్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ నాయకులు %ణజజ% కార్యదర్శి రవీందర్ యాదవ్ గారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 200 పైగా సైన్స్ మాడల్స్ ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభ చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. చివరగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తలకొండపల్లి ఎంఈఓ చాంప్లా పాల్గొని ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన వారికి మొదటి బహుమతిగా 10000/– మరియు రెండవ బహుమతిగా 5000/– రూపాయలు పాఠశాల తరపున అందజేశారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు , తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముగిసిన సబ్ జూనియర్ విలువిద్య పోటీలు





తొలి అడుగు పరవాడ డిసెంబర్ 13 : జిల్లా అర్చరీ సంఘం ఆధ్వర్యంలో సంస్కృతి గ్లోబల్ స్కూల్ నందు జరిగిన జిల్లా స్థాయి విలువిద్య పోటీలు సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో ఘనంగా ముగిసాయి.జిల్లా నలుమూలల నుండి సుమారు 30 మంది క్రీడాకారులు హాజరై ఈ ఎంపిక లో వారి ప్రతిభను చాటుకొన్నారు వీరిలో రికర్వ్, కాంపౌండ్, ఇండియన్ రౌండ్ విభాగాలలో మెరుగైన ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఈ నెల 23 నుండి 25 వరకు రాజమండ్రి లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని విశాఖపట్నం జిల్లా ఆర్చరీ ప్రధాన కార్యదర్శి కె.నిశాంత్ తెలిపారు. రాష్ట్ర స్థాయి లో పాల్గొను ఉమ్మడి విశాఖ జిల్లా జట్టు ఇండియన్ రౌండ్ బాయ్స్ లలిత్ సాయి, మోహిత్ సాయి, నాభ్య ప్రభాత్, పూర్వ్ రాథోడ్, గర్ల్స్ బి.వైష్ణవి, సాహితి, సాయి మనస్వి, హర్షిత, కాంపౌండ్ బాయ్స్%డ%గర్ల్స్ హర్ష, సాహిత్ వి.యశస్వి, వి.ఆద్య రికర్వ్ బాయ్స్ %డ%గర్ల్స్ సాత్విక్, అరియనా, తన్మయి, ఎంపిక అవ్వగ స్టాండ్ బైలుగా ఆశోక్, తేజేశ్వర్, ప్రణీత్ కీర్తి లు ఉన్నారని జిల్లా అర్చరీ సంఘ ఉపఅధ్యక్షులు సత్యనారాయణ తెలిపారు. ఈ పోటీలను నిర్వహించడం లో ముఖ్య పాత్ర పోషించిన కోచ్ లు కె. గోవింద్, వి. శివకుమార్ లను జిల్లా ఆర్చరి అధ్యక్షులు పి. సూర్య నారాయణ రెడ్డి అభినందనలు తెలిపారు.

# రైతులుకు అండగా అనకాపల్లి జిల్లా లో వై.ఎస్.ఆర్.సి.పి నేతలు పోరుబాట



తొలి అడుగు పరవాడ డిసెంబర్ 13 : అనకాపల్లి జిల్లా లో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు “అన్నదాత కు అండగా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ” అనే కార్యక్రమంలో భాగంగా వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బూడి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో అన్నదాతల సమస్యలు పరిష్కరించాలని అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ వరకు రైతులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ నిరసన ర్యాలీతో వెళ్లి కూటమి ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేస్తూ పెట్టుబడి సాయం ఇవ్వకపోవడం మరియు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి ని కలిసి వినతి పత్రం అందజేసిన అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బూడి ముత్యాల నాయుడు , మాజీ ఎమ్మెల్యేలు అన్నంరెడ్డి అదీప్ రాజ్, కరణం ధర్మ శ్రీ, కన్నబాబు రాజు, అనకాపల్లి మాజీ ఎంపీ బిసెట్టి సత్యవతి, పాయకరావుపేట సమన్వయకర్త కంబాల జోగులు, వై.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి బొడ్డెడ ప్రసాద్, రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పిటిసి పిఎస్ రాజు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, దంతులూరి దిలీప్ కుమార్.,ఈ సంధ్భంగా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం అందుతుందని రైతులు ఆశించారు అని, అయితే రెండు వ్యవసాయ సీజన్లు గడిచిపోతున్నా కూటమి సర్కారు పైసా సాయం జమ చేసిన పాపాన పోకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెట్టుబడి సాయం కింద రూ10,718 కోట్లు చెల్లించాల్సి ఉండగా బడ్జెట్‌లో రూ.1000 కోట్లే విదిలించిన కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు రూపాయి కూడా ఇవ్వలేదు అని మండిపడ్డారు. మరోవైపు పంటల బీమా ప్రీమియం బకాయిలను ఎగ్గొట్టి రైతులకు దక్కాల్సిన రూ.1,385 కోట్ల పంటల బీమా పరిహారాన్ని అందకుండా చేసింది.సున్నా వడ్డీ రాయితీ కింద రూ.131.68 కోట్ల కనీసం దాని ఊసే ఎత్తడం లేదని రబీలో కరువు సాయం బకాయిలు రూ.319.59 కోట్లు ఎగ్గొట్టింది అని అన్నారు. ఖరీఫ్ ధాన్యాన్ని కొనే నాథుడు లేక రైతులు అల్లాడిపోతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆర్నెల్లలోనే రైతులు రోడ్డెక్కే పరిస్థితి ఏర్పడింది. గత ఐదేళ్ల పాటు వెన్నుదన్నుగా నిలిచిన వైఎస్సార్ ఉచిత పంటల బీమాను కూటమి సర్కారు రాగానే అటకెక్కించడంతో ఆ భారం భరించలేక, బ్యాంకుల చుట్టూ తిరగలేక, అవస్థలు పడలేక అన్నదాతలు పంటల బీమాకు దూరమవుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏకంగా 70 మంది వరకు రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడగా ఏ ఒక్కరికీ ఆర్థిక సాయాన్ని అందించి ఆదుకోలేదని తడిసిన,రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తేమలక్కలతో రైతులను ఇబ్బంది పెట్టడం మానుకోవాలని, ఉచిత పంటల బీమాను పునరుద్ధరించాలని రైతులపై అదనపు భారం మోపే చర్యలు మానుకోవాలని తెలిపారు.

# దిగొచ్చిన బంగారం
## తులంపై రూ.1,400 తగ్గిన ధర



న్యూఢిల్లీ, తొలి అడుగు: బంగారం ధరలు భారీగా తగ్గాయి. ఆభరణాల వర్తకులు, స్టాకిస్టులు అమ్మకాలకు మొగ్గుచూపడంతో పుత్తడి ధర మళ్లీ 80 వేల దిగువకు పడిపోయింది. దీనికి తోడు అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతో శుక్రవారం ఒకేరోజు తులం పుత్తడి రూ.1,400 తగ్గి రూ.79,500కి దిగొచ్చింది. అంతకుముందు రోజు ఇది రూ.80,900గా ఉన్నది. ఇటు హైదరాబాద్‌లోనూ 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.600 తగ్గి రూ.78,870కి దిగిరాగా, 22 క్యారెట్ ధర రూ.550 తగ్గి రూ.72,300కి దిగొచ్చింది.

**భారీగా తగ్గిన వెండి**

వెండి ధరలు భారీగా తగ్గాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోవడంతో కిలో రూ.4,200 తగ్గి రూ.92, 800గా నమోదైంది. హైదరాబాద్‌లోనూ రూ. 3,000 తగ్గి రూ.1,01,000గా నమోదైంది.


# రెవెన్యూ సదస్సులతో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం ,సర్పంచ్ చింతకాయల

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 13 : పరవాడ మండలం చీపురుపల్లి తూర్పు లో జరిగిన రెవెన్యూ సదస్సులో ముత్యాలమ్మపాలెం సర్పంచ్ ,ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ,రాష్ట్ర మత్స్యకార నాయకులు ,పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతకాయల సూజాత ముత్యాలు హాజరై ,రైతుల భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని పరవాడ తహసీల్దార్ అంబేద్కర్ కు వినతిపత్రం అందజేసినారు .ఈ సందర్భంగా చింతకాయల సూజాత ముత్యాలు మాట్లాడుతూ .దీర్ఘకాలిక రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు , సదస్సులో రైతాంగం వివిధ సమస్యలపై చేసుకున్న అర్జీలను ఆన్ లైన్ లో నమోదు చేసి వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ అంబేద్కర్ ,రెవెన్యూ అధికారులు , నాయుడుపాలెం సర్పంచ్ వరలక్ష్మి సీతారామయ్య ,ముత్యాలమ్మపాలెం ఎంపిటీసి అర్జిల్లి రవిదేవి ,తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను, కూండ్రపు శ్రీరామమూర్తి , పప్పల మసేను ,సూరాడ ఎర్రయ్యా , నాయకులు ,రైతులు ,ప్రజలు, పాల్గొన్నారు.



# రోజుకొక్కటి తిన్నారంటే క్యాన్సర్ జన్మలో రాదు

తొలిఅడుగు, ఆరోగ్యం :ఆరోగ్యంగా ఉండాలంటే వేలకు వేలు ఖర్చుచేసి ఖరీదైన ఆహారం తీసుకోవల్సిన అవసరం లేదు. రోజూ మన చుట్టూ అందుబాటులో ఉండే సాధారణ పండ్లు, కూరగాయలు కూడా అద్భుతంగా మేలు చేస్తాయి. అటువంటి సాధారణ ఆహారాల్లో సపోటా ముఖ్యమైనది. ధర తక్కువ ఉండటంతోపాటు సామాన్యులు కూడా ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయి.. రోజూ సపోటా తింటే ఎన్నో లాభాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. సపోటాలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కళ్లకు మంచిది. సపోటాలో సహజసిద్ధమైన గ్లూకోజ్ పుష్కలంగా ఉంటుంది. ఇది తగినంత శక్తిని అందిస్తుంది. మలబద్ధకంతో బాధపడేవారు రోజూ సపోటా పండును తింటే ఆ సమస్య నుంచి బయటపడవచ్చని నిపుణులు చెబుతున్నారు. సపోటా పండు రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. దీన్ని తినడం వల్ల శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది. నిద్రలేమితో బాధపడేవారు ఈ పండు తింటే ప్రశాంతంగా నిద్రపోతారు. సపోటా పండును తీసుకోవడం వల్ల వృద్ధాప్య చర్మాన్ని కూడా దూరం చేస్తుంది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు కూడా సపోటా తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. సపోటా పండ్లు నరాల ఒత్తిడి, బలహీనతను తగ్గించడంలో సహాయపడతాయి. ఈ పండ్లను తింటే కిడ్నీల్లో రాళ్ల సమస్య తగ్గుతుంది. అధిక బరువు, జుట్టు రాలడాన్ని తగ్గించడంలో సపోటా బలేగా ఉపయోగపడుతుంది. సపోటా పండ్లు శరీరంలోని ఇన్ఫ్లమేషన్‌ను అనేక విధాలుగా తగ్గించడంలో సహాయపడతాయి. సపోటాలోని విటమిన్ ఎ ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. సపోటాలో కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలపరుస్తాయి.



# ఎలాంటి డల్ స్కిన్ అయినా.. ఇది రాస్తే తెల్లగా మారాల్సిందే!



తొలిఅడుగు, ఆరోగ్యం : తెల్లగా, అందంగా కనిపించాలని మగవారికైనా, ఆడవారికైనా ఉంటుంది. తెల్లగా మారేందుకు ఎన్నో లక్షలు, కోట్లు పెట్టి ట్రీట్మెంట్ కూడా తీసుకుంటున్నారు. తెల్లగా కనిపించాలి అనుకునేవారు ఈ చిట్కా ట్రై చేయండి.. చర్మం అందంగా ఉండాలని, తెల్లగా మారాలని ఎంతో మంది కోరుకుంటూ ఉంటారు. మనం చర్మం అందం అనేది 75 శాతం మీరు తీసుకునే ఆహారంపైనే ఆధార పడి ఉంటుంది. ఆహారం వలన చర్మం అందాన్ని సొంతం చేసుకోవచ్చు. చాలా మందికి డల్ స్కిన్ ఉంటుంది. తెల్లగా రావాలని కోరుకుంటారు. ఇందు కోసం ఏవేవో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ఎంతో ఖరీదైన క్రీమ్స్ కూడా రాస్తూ ఉంటారు. వాటికి బదులు ఇదొక్కటి రాయండి.. మీ చర్మం తెల్లగా మారడాన్ని మీరే గమనిస్తారు. మీ చర్మం అందంగా, కాంతివంతంగా మారుతుంది. మరి చర్మం తెల్లగా మారేందుకు ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం. ముందుగా ఒక నిమ్మకాయ తీసుకుని.. తొక్కని సన్నగా తురుము కోవాలి. దీన్ని ఓ గిన్నెలోకి తీసుకోవాలి. నిమ్మ తురుము మునిగేంత వరకు బాదం ఆయిల్ వేయాలి. దీన్ని డబుల్ బాయలింగ్ పద్ధతి లేదా నేరుగా పొయ్యి మీద పెట్టి.. మంటను సిమ్‌లో పెట్టి ఓ ఐదు నిమిషాలు మరిగించాలి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని ఓ గిన్నెలోకి వడకట్టుకోవాలి. ఇందులో కొన్ని చుక్కల జోజోబా ఆయిల్ వేసి మిక్స్ చేయాలి. జోజోబా ఆయిల్‌ని ఎక్కువగా స్కిన్ ప్రాడెక్ట్స్‌లో ఉపయోగిస్తూ ఉంటారు. ఈ మిశ్రమాన్ని ఇప్పుడు ముఖానికి, శరీరం అంతా పట్టించి ఓ ఐదు నిమిషాలు మర్దనా చేయండి. రాత్రి నిద్రపోయే ముందు ఈ ఆయిల్ రాసుకోండి. ఇలా నెల రోజులు ట్రై చేస్తే ఖచ్చితంగా మీ స్కిన్‌లో మార్పు వస్తుంది.

# జుట్టు ఒత్తుగా పొడవుగా పెరగాలనుకుంటున్నారా.. తినే ఆహారంలో వీటిని చేర్చుకోండి..

తొలిఅడుగు, ఆరోగ్యం : ఏం చేసినా జుట్టు రాలడం ఆగడం లేదని చాలా మంది బాధపడుతూ ఉంటారు. అంతేకాదు చాలా మంది తమ జుట్టును కాపాడుకోవడానికి డబ్బు ఖర్చు చేసి ఖరీదైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారు. ఇది ఆ క్షణానికి మాత్రమే ఉపశమనం కలిగించగలదు. అయితే జుట్టు బాగా పెరగాలంటే తినే ఆహారంపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. జుట్టు పోషణ అందించే పొడవైన జుట్టు కోసం కొన్ని రకాల ఆహారాలను తినాలని నిపుణులు చెబుతున్నారు.

పాలకూర: పాలకూరలో ఐరన్, విటమిన్ ఎ, సి, ఫోలేట్ పుష్కలంగా ఉంటాయి. ఐరన్ హెయిర్ ఫోలికల్స్‌కు ఆక్సిజన్‌ను అందించడంలో సహాయపడుతుంది. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

గుడ్లు: గుడ్లలో ప్రోటీన్, బయోటిన్, ఎసెన్షియల్ అమినో యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులోని ప్రోటీన్ జుట్టు రాలడాన్ని తగ్గించి, జుట్టు పొడవుగా, ఒత్తుగా పెరగడానికి సహాయపడుతుంది.

చేపలు: సాల్మన్ చేపలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ప్రోటీన్లు, విటమిన్ డి , యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు వెంట్రుకల కుదుళ్లకు పోషణను అందించి, శిరోజాల ఆరోగ్యాన్ని కాపాడతాయి. దీంతో జుట్టు ఒత్తుగా, ఒత్తుగా పెరుగుతుంది.

శనగలు: శనగలు, బఠానీలు, బీన్స్‌తో సహా ఇతర గింజలు జింక్, ప్రోటీన్, ఫైబర్‌లో పుష్కలంగా ఉన్నాయి. వీటిని తినడం వలన జుట్టు ఒత్తుగా పెరగడమే కాదు ఆరోగ్యవంతమైన జుట్టును కూడా అందిస్తుంది. వీటిని సూప్‌లు, సలాడ్‌లు, సైడ్ డిష్‌గా తీసుకోవచ్చు.


పొద్దుతిరుగుడు గింజలు: గింజల వినియోగం ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో.. జుట్టు పెరుగుదలలో కూడా ఇవి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అందువల్ల బాదం లేదా పొద్దుతిరుగుడు గింజలు బయోటిన్, ఇతర %దీ% విటమిన్లను కలిగి ఉంటాయి. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి.



చిలగడదుంప: చిలగడదుంపలో విటమిన్ బి, పొటాషియం, విటమిన్ సి, జింక్ వంటి జుట్టు పెరుగుదలకు అవసరమైన పోషకాలు ఉన్నాయి. ఈ చిలగడదుంపలు జుట్టులో పోషకాల లోపాన్ని పోగొట్టి, వెంట్రుకలు వేగంగా పెరిగేలా చేస్తాయి.

క్యారెట్: క్యారెట్‌లో విటమిన్లు, ఫైబర్, పొటాషియం, ఐరన్, జింక్, ఫాస్పరస్, బీటా కెరోటిన్ , యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. క్యారెట్‌లోని విటమిన్ ఏ స్కాల్ప్‌ను ఆరోగ్యంగా ఉంచుతుంది. జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. ఇందులోని విటమిన్లు రక్త ప్రసరణను పెంచుతాయి. బయోటిన్ , విటమిన్ ఎ కెరాటిన్ పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

# గంటల తరబడి మొబైల్‌తో గడిపే వారికి షాకింగ్ న్యూస్.. పరిశోధనలో భయంకర విషయాలు



తొలిఅడుగు, ఆరోగ్యం : నేటి యుగం డిజిటల్ యుగం. ఈ రోజుల్లో మొబైల్ ఫోన్ కాలానికి అవసరంగా మారింది. ఈ ఫోన్ నుండి ఒకేసారి అనేక పనులు సాధ్యమవుతున్నాయి. ఈ రోజుల్లో చాలా మంది ఇంటర్నెట్ చౌకగా అందుబాటులో ఉండటంతో సోషల్ మీడియాలో గంటలు గంటలుగా గడుపుతున్నారు. కానీ ఎక్కువ ఫోన్ చూడటం ఆరోగ్యానికి, మానసిక సమతుల్యతకు హానికరం. ఫోన్ స్క్రీన్‌కి ఎంతసేపు ఎక్స్‌పోజర్ హానికరమో మీకు తెలుసా? ఓ కొత్త పరిశోధన షాకింగ్ విషయాలు వెల్లడయ్యాయి. ఫోన్ స్క్రీన్ నుంచి వెలువడే హానికరమైన కిరణాలు మన మెదడుపై చెడు ప్రభావం చూపుతాయి. ఎక్కువ సేపు రీల్ లేదా వీడియో చూసే అలవాటు వల్ల శారీరకంగా నష్టపోవడమే కాకుండా మానసిక సమతుల్యత దెబ్బతింటుంది. గంటల తరబడి మొబైల్‌లో గడిపే వారిపై పరిశోధన జరిగింది. ఇందులో షాకింగ్ విషయాలు వెల్లడయ్యాయని పరిశోధకులు చెబుతున్నారు.

# ముఖంపై ఉండే మచ్చలు పోవాలంటే.. ఈ చిట్కాలను పాటించండి చాలు..!



తొలిఅడుగు, ఆరోగ్యం :ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలను పోగొట్టుకునేందుకు చాలా మంది అనేక రకాల పద్ధతులను పాటిస్తుంటారు. ఇందుకు గాను ఖరీదైన సౌందర్య సాధన ఉత్పత్తులను ఉపయోగిస్తుంటారు. అయితే వీటిని దీర్ఘకాలంలో ఉపయోగించడం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. వీటి వల్ల మన ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. ఆరోగ్యం దెబ్బ తింటుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. కనుక కాస్మొటిక్స్‌ను వీలైనంత తక్కువ వాడాలి. లేదా పూర్తిగా వాడడం మానేస్తే మంచిది. అయితే మరి ముఖంపై ఉండే మచ్చలను ఎలా తొలగించాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. అందుకు గాను పలు సహజసిద్ధమైన చిట్కాలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇక ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

ఆలుగడ్డలతో..

ముఖంపై ఏర్పడే మచ్చలను తొలగించడంలో ఆలుగడ్డలు ఎంతగానో దోహదపడతాయి. ఆలుగడ్డలను కట్ చేసి మచ్చలున్న చోట పెట్టి కాసేపు వదిలేయాలి. తరువాత గోరు వెచ్చని నీటితో శుభ్రం చేయాలి. ఆలుగడ్డను గుజ్జుగా చేసి అందులో ఒక టీస్పూన్ తేనె కలిపి మచ్చలు ఉన్న చోట రాసి పావు గంట వదిలేయాలి. తరువాత నీటితో కడిగేయాలి. ఇలా చేస్తుంటే ముఖంపై ఉండే మచ్చలు పోతాయి. అలాగే కాస్త మజ్జిగ, రెండు టీస్పూన్ల టమాటా జ్యూస్‌ను కలిపి ముఖానికి రాసుకోవాలి. పావు గంట తరువాత శుభ్రం చేయాలి. వారంలో 2 సార్లు ఇలా చేస్తే ఫలితం ఉంటుంది.

పెరుగు, నిమ్మరసం..

ఒక టేబుల్ స్పూన్ పెరుగులో కొద్దిగా నిమ్మరసం వేసి మచ్చలు ఉన్న చోట అప్లై చేసినా స్కిన్ టోన్ బ్యాలెన్స్ అవుతుంది. ఓట్స్‌ను గ్రైండ్ చేసి రెండు టీస్పూన్ల నిమ్మరసం వేసి పేస్టులా చేసి ముఖంపై మర్దనా చేస్తుండాలి. పావు గంట తరువాత నీటితో కడిగేయాలి. వారంలో ఒకటి లేదా రెండు సార్లు ఇలా చేస్తే ఫలితం ఉంటుంది. అలాగే 2 డేబుల్ స్పూన్ల పాలలో ఒక టీస్పూన్ తేనె వేసి దూదితో మచ్చలు ఉన్న చోట అప్లై చేయాలి. 10 నిమిషాల తరువాత క్లీన్ చేయాలి. ఈ చిట్కా మచ్చలను త్వరగా పోగొడుతుంది. పాలలో ఒక టీస్పూన్ పసుపు వేసి ఉపయోగించినా ఫలితం ఉంటుంది.

కలబంద గుజ్జుతో..

కలబంద గుజ్జును వేళ్లతో నెమ్మదిగా మచ్చలు ఉన్న చోట మసాజ్‌లా చేసుకోవాలి. రోజుకు 2 సార్లు ఇలా చేస్తే కొన్ని వారాల్లోనే ఫలితం ఉంటుంది. అలాగే బొప్పాయిని గుజ్జుగా చేసి ఒక టీస్పూన్ నిమ్మరసం వేసి ముఖానికి రాసుకోవాలి. పావు గంట తరువాత కడిగేయాలి. మచ్చలు ఉన్న చోట రోజుకు రెండు మూడు సార్లు ఉల్లిపాయత రబ్ చేస్తే ఫలితం ఉంటుంది. ఇలా ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించడం వల్ల మీ ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు పోతాయి.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# 9 నెలల తర్వాత ఓటీటీలోకి అనసూయ కాంట్రవర్సీ సినిమా.. 'రజాకార్' ఎక్కడ చూడొచ్చంటే?

తొలిఅడుగు, సినిమా :భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనం, రజాకార్ల పాలన వంటి చారిత్రాత్మక అంశాలన స్పృశిస్తూ తెరకెక్కిన చిత్రం రజాకార్. యాట సత్యనారాయణ తెరకెక్కించిన ఈ సినిమాలో అనసూయ, ఇంద్రజ, బాబీ సింహా, వేదిక, ప్రేమ, మకరంద్ దేశ్ పాండే, రాజ్ అర్జున్, తేజ్ సప్రు, జాన్ విజయ్, దేవీ ప్రసాద్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. రిలీజ్ కు ముందే రాజకీయంగా ఎన్నో వివాదాలు ఎదుర్కొంది రజాకార్ సినిమా. అయితే అన్ని అడ్డంకులను దాటి మార్చి 15న థియేటర్లలో రిలీజైంది. కాంట్రవర్షియల్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ మూవీ కొన్ని వర్గాలను మాత్రమే మెప్పించింది. అయితే థియేటర్లలో రిలీజై ఇన్ని రోజులు గడిచినా రజాకార్ ఓటీటీలోకి రాలేదు. అయితే ఎట్టకేలకు ఈ కాంట్రవర్సీ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ కు సిద్ధమైంది. ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహా రజాకార్ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకుంది. త్వరలోనే రజాకార్‌ను ఓటీటీ ఆడియెన్స్ ముందుకు తీసుకురాబోతున్నట్లు అధికారికంగా వెల్లడించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. డిసెంబర్ 20 లేదా 26న రజాకార్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై ఒక అధికారిక ప్రకటన రానుంది. గూడూరు నారాయణ రెడ్డి నిర్మించిన రజకార్ సినిమాకు ధమాకా ఫేమ్ భీమ్స్ సిసిరోలియో స్వరాలు అందించారు. నిజాం పాలనలో రజాకార్లు ఓ వర్గం వారిని టార్గెట్ చేస్తూ ఎలాంటి దురాగతాలకు పాల్పడ్డారనే అంశాలతో రజాకార్ సినిమా కథను రాసుకున్నారు. ఇదే కొన్ని వర్గాల ఆగ్రహానికి కారణమైంది. రిలీజ్ సమయంలో ఈ మూవీపై కొన్ని రాజకీయ పార్టీలు విమర్శలు కూడా గుప్పించాయి. అందుకు తగ్గట్టుగానే థియేటర్లలో ఓ వర్గం వారిని మాత్రమే రజాకార సినిమా మెప్పించింది. ఇప్పుడు సుమారు 9 నెలల తర్వాత ఈ కాంట్రవర్సీ సినిమా ఓటీటీలోకి రానుంది.




# పోలీస్ పాత్ర నాకు చాలా ప్రత్యేకం



తొలిఅడుగు, సినిమా :రాణి ముఖర్జీ ప్రధాన పాత్రలో యష్‌రాజ్ ఫిల్మ్స్ పతాకంపై రూపొందిన బ్లాక్‌బస్టర్ 'మర్దానీ'. పదేళ్ల క్రితం విడుదలైన ఈ సినిమాకు 2019లో సీక్వెల్‌గా 'మర్దానీ 2' విడుదలైంది. ఈ రెండూ బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాలను అందుకున్నాయి. 'మర్దానీ 2' విడుదలై శుక్రవారానికి అయిదేండ్లు పూర్తయిన సందర్భంగా 'మర్దానీ 3'కి సంబంధించిన మేకింగ్ వీడియోను యష్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ విడుదల చేసింది. ఇందులో రాణి ముఖర్జీ పోలీస్ ఆఫీసర్ శివానీ శివాజీరాయ్ పాత్రలో కనిపించారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ 'వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి 'మర్దానీ–3' షూటింగ్ మొదలుపెట్టబోతున్నాం. పోలీస్ డ్రెస్ వేసుకొని అద్భుతమైన పాత్ర చేయడం నాకెప్పుడూ ప్రత్యేకమే. ఆ పాత్ర ద్వారా మీనుంచి అమితమైన అభిమానాన్ని పొందాను. సమాజాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ, బాధ్యతానిర్వహణలో ప్రాణత్యాగానికి సైతం వెనుకాడని పోలీసులకు ఈ సినిమా అంకితం. గత ఫ్రాంచైజీని మించేలా గూజ్‌బమ్స్ తెప్పించేలా అంచనాలకు మించి ఈ సినిమా ఉండబోతున్నది.' అని తెలిపారు. అభిరాజ్ మినవాలా దర్శకత్వం వహించనున్న ఈ చిత్రానికి రచన: ఆయుష్ గుప్తా, నిర్మాత: ఆదిత్య చోప్రా.

# వినోదాలతో 'సంక్రాంతికి వస్తున్నాం'

తొలిఅడుగు, సినిమా :వెంకటేష్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. అనిల్‌రావిపూడి దర్శకుడు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచారు. శుక్రవారం వెంకటేష్ పుట్టిన రోజు సందర్భంగా సెకండ్ సింగిల్ ప్రోమోను విడుదల చేశారు. ఇందులో నాయకానాయికలు వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్యరాజేష్ సంప్రదాయ దుస్తుల్లో కనిపించారు. ఈ సినిమాలో వెంకటేష్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. క్రైమ్ కామెడీ కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఆద్యంతం వినోదప్రధానంగా ఆకట్టుకునే చిత్రమిదని, సంక్రాంతికి పర్‌ఫెక్ట్ ఎంటర్‌టైనర్‌గా మెప్పిస్తుందని చిత్రబృందం పేర్కొంది. రాజేంద్రప్రసాద్, సాయికుమార్, నరేష్, మురళీధర్ గౌడ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సమీర్ రెడ్డి, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, రచన–దర్శకత్వం: అనిల్ రావిపూడి.



# త్రిష దశ మారిపోయింది



తొలిఅడుగు, సినిమా :దక్షిణాది చిత్రసీమలో త్రిష హవా నడుస్తోంది. ప్రస్తుతం ఈ భామ ఏడు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. 'పొన్నియన్ సెల్వన్' సిరీస్ చిత్రాల భారీ సక్సెస్‌తో త్రిష దశ మారిపోయింది. వరుసగా అగ్ర హీరోల చిత్రాలను అంగీకరిస్తూ బిజీబిజీగా మారింది. తాజాగా ఈ భామ అగ్ర హీరో సూర్య 45వ చిత్రంలో కథానాయికగా ఖరారైంది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. సూర్య నటిస్తున్న 45వ చిత్రం ఇటీవలే ప్రారంభమైంది. ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్‌ఆర్ ప్రకాష్ బాబు, ఎస్‌ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ద్వితీయార్థంలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. సూర్య–త్రిష జోడీ విజయవంతమైన చిత్రాల్లో నటించారు. సుదీర్ఘ విరామం తర్వాత వీరు కలిసి నటిస్తుండటం విశేషం. త్రిష ప్రస్తుతం విశ్వంభర, థగ్‌లైఫ్, బ్యాడ్ అండ్ అగ్లీ వంటి భారీ చిత్రాల్లో నటిస్తున్నది.

## బోర్డర్ గవాస్కర్ సిరీస్‌ను కొత్తగా ప్రారంభిస్తాం : శుభ్‌మన్ గిల్

తొలిఅడుగు డెస్క్ : బోర్డర్–గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా శనివారం నుంచి బ్రిస్బేన్ వేదికగా మూడో టెస్ట్ జరుగనున్నది. ఐదు టెస్ట్ సిరీస్‌లో ఇప్పటికే టీమిండియా–ఆస్ట్రేలియా చెరో మ్యాచ్‌లో విజయం సాధించారు. పెర్త్ టెస్ట్‌లో టీమిండియా 295 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇక అడిలైడ్‌లో జరిగిన డే–నైట్ టెస్ట్‌లో ఆసిస్ 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇంకా మూడు టెస్టులు జరిగాల్సి ఉన్నది. గబ్బా వేదికగా మూడో టెస్ట్ మొదలవనున్నది. ఈ సందర్భంగా టీమిండియా బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. బ్రిస్బేన్‌లో టెస్ట్ నుంచే టీమిండియా మూడు టెస్టుల సిరీస్‌గా కొత్తగా ప్రారంభిస్తామని చెప్పాడు. అడిలైడ్‌లో ఓటమితో భారత్ నిరాశకు గురైందని గిల్ పేర్కొన్నారు. జట్టులో వాతావరణం సానుకూలంగా ఉందని, బ్రిస్బేన్‌లో జరిగిన పార్టీలో జట్టు పాల్గొందని.. డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం బాగుతుందని తెలిపాడు. గురువారం జరిగిన డిన్నర్‌లో జట్టు సరదాగా గడిపిందని చెప్పాడు.



అడిలైడ్ టెస్ట్ అంచనాల ప్రకారం జరుగలేదని.. కానీ, ఇకపై జరుగబోయే సిరీస్‌ని మూడు టెస్టుల సిరీస్‌గానే పరిగణించనున్నట్లు పేర్కొన్నాడు. బ్రిస్బేన్‌లో విజయం సాధిస్తే.. మెల్‌బోర్న్, సిడ్నీ టెస్టుల్లో పైచేసి సాధించవచ్చని పేర్కొన్నారు. గత సిరీస్‌లోనూ అడిలైడ్‌లో మాకు ఓ పరాజయం ఎదురైందని.. కానీ, ఆ తర్వాత మ్యాచ్‌ల్లో విజయం సాధించి సిరీస్ కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పుడూ కూడా అదే సానుకూల దృక్పథంతో బరిలోకి దిగుతామని చెప్పారు. 2021 సిరీస్ సమయంలో అడిలైడ్ టెస్ట్‌లో 36 పరుగులకు ఆలౌట్ అయిన తర్వాత.. మళ్లీ కోలుకొని భారత్ సిరీస్‌ను కైవసం చేసుకున్నది. గత టెస్ట్ సిరీస్‌లో పంత్ 89, గిల్ 91 పరుగులు చేయడంతో భారత్ 328 పరుగుల లక్ష్యాన్ని అందుకున్నది. 33 సంవత్సరాల తర్వాత గబ్బా వేదికగా జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓడించింది. గబ్బా పిచ్ బాగుందని.. జట్టు స్టేడియానికి చేరిన తర్వాత అందరూ ఒక రౌండ్ వేసి పరీక్షించినట్లు తెలిపాడు. ఆడే సమయంలోనే పిచ్ గురించి మరింత తెలుస్తుందని చెప్పుకొచ్చారు.

## బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్.. గబ్బా టెస్ట్‌కు ఆస్ట్రేలియా జట్టు ఇదే..

తొలిఅడుగు డెస్క్ : ఐదు టెస్ట్ మ్యాచుల సిరీస్‌లో భాగంగా భారత్ ఆస్ట్రేలియా మధ్య శనివారం మూడో టెస్ట్ జరుగనున్నది. బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా జరిగే మ్యాచ్ కోసం క్రికెట్ ఆస్ట్రేలియా జట్టును ప్రకటించింది. రెండు టెస్ట్‌కు గాయం కారణంగా దూరమైన జోష్ హేజిల్‌వుడ్ మళ్లీ తిరిగి జట్టులోకి వచ్చాడు. హేజిల్‌వుడ్‌ను జట్టులోకి తీసుకోవడంతో స్కాట్ బోలాండ్‌ను పక్కన పెట్టింది. అడిలైడ్ డే–నైట్ టెస్టులో హేజిల్‌వుడ్ స్థానంలో బోలాండ్‌కు తుది జట్టులో స్థానం కల్పించిన విషయం తెలిసిందే. కెప్టెన్ పాట్ కమిన్స్ మాట్లాడుతూ బోలాండ్ అడిలైడ్‌లో అద్భుత ప్రదర్శన చేశాడని గుర్తు చేశారు. గబ్బా టెస్ట్‌కు ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్‌స్వీనీ, మార్నస్ లాబుషాగ్నే, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), పాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, జోష్ హేజిల్‌వుడ్‌ను క్రికెట్ ఆస్ట్రేలియా ఎంపిక చేసింది. దురదృష్టవశాత్తు అతను గత 18 నెలల్లో బెంచ్‌పైనే ఎక్కువ సమయం గడిపాడని పేర్కొన్నారు. తుదిజట్టులో స్థానం దొరిగినప్పుడల్లా రాణించాడన్నాడు. ఎంసీజీలో నాల్గో టెస్ట్‌కు అతను ఆడే అవకాశం ఉందని చెప్పాడు. శనివారం ప్రారంభమయ్యే టెస్ట్ సందర్భంగా క్యూరేటర్ డేవిడ్ సాండూర్స్కీ మాట్లాడుతూ మ్యాచ్ కోసం




భిన్నమైన పిచ్‌ను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. సాధారణంగా సీజన్ ప్రారంభంలో పిచ్‌లు కొంచెం కొత్తగా ఉంటాయని.. అదే సమయంలో ఎక్కువ వేగం, బౌన్స్ కలిగి ఉంటాయన్నారు. సాధారణంగా ప్రతిసారీ ఇలాంటి పిచ్‌నే సిద్ధం చేస్తామన్నారు. ఇక్కడి పిచ్‌పై వేగంతో పాటు బౌన్స్‌ను రాబట్టవచ్చని పేర్కొన్నారు. గబ్బాకు మంచి చరిత్రే ఉన్నది. పేస్, బౌన్స్‌కు స్వర్గధామం కాగా.. పిచ్‌పై బ్యాటింగ్ చేయాలంటే ఆసిస్ ప్లేయర్లు సైతం జంకుతారు. ఈ పిచ్‌పై ఎన్నో లో–స్కోరింగ్ మ్యాచులు నమోదైయ్యాయి. ఇప్పటి వరకు గబ్బా వేదిక టీమిండియా ఏడు టెస్ట్‌లు ఆడింది. ఇందులో ఐదింట ఓడిపోగా.. ఒక్కసారి విజయాన్ని నమోదు చేసింది. మరో టెస్ట్ డ్రాగా ముగిసింది. 2021లో జరిగిన మ్యాచ్‌లో మాత్రమే ఆస్ట్రేలియాను భారత జట్టు ఓడించింది.

## అండర్–19 మహిళల ఆసియా కప్ భారత జట్టులో త్రిష, షబ్నమ్

తొలిఅడుగు,న్యూఢిల్లీ : మొట్టమొదటి జూనియర్ మహిళల ఆసియా కప్ క్రికెట్‌లో పాల్గొనే భారత జట్టును గురువారం ప్రకటించారు. ఈనెల 15 నుంచి 22 వరకు కౌలాలంపూర్‌లో జరిగే ఈ టోర్నీలో తలపడే జట్టుకు నికీ ప్రసాద్ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. జట్టులో తెలుగు క్రికెటర్లు జి.త్రిష, ఎండీ షబ్నమ్‌తోపాటు స్టాండ్ బైగా కావ్యశ్రీకి చోటు లభించింది. పాకిస్థాన్, నేపాల్ జట్లతో కలిసి గ్రూప్ 'ఎ'లో భారత్ తలపడనుంది. గ్రూప్ 'బి'లో బంగ్లాదేశ్, శ్రీలంకతోపాటు ఆతిథ్య మలేసియా అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. 15న జరిగే ఆరంభ మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను భారత్ ఢీకొననుంది. 17న నేపాల్‌తో ఆడనుంది. రెండు గ్రూపుల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచే జట్లు సూపర్–4కి అర్హత సాధిస్తాయి.



## సెమీస్‌లో సహజ



హైదరాబాద్, తొలిఅడుగు : షోలాపూర్(మహారాష్ట్ర) వేదికగా జరుగుతున్న ఐటీఎఫ్ 35కే టెన్నిస్ టోర్నీలో తెలంగాణ స్టార్ ప్లేయర్ సహజ యమ్లపల్లి సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో సహజ 6–3, 6–0తో యశిన ఎక్టరీనా(రష్యా)పై అద్భుత విజయం సాధించింది. ఆది నుంచే తనదైన దూకుడు కొనసాగించిన సహజ..వరుస సెట్లలో ప్రత్యర్థిని మట్టికరిపించింది.

## బ్రిస్బేన్‌లో విరుష్క జంట సందడి.. లంచ్‌ను ఆస్వాదిస్తూ..

తొలిఅడుగు డెస్క్ : స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ కోసం విరాట్ అక్కడికి వెళ్లారు. భార్య అనుష్క శర్మ , పిల్లలు వామిక, అకాయ్‌తో కలిసి బ్రిస్బేన్ లో ఉంటున్నారు. ఈ సందర్భంగా ఖాళీ సమయంలో ఫ్యామిలీతో విరాట్ టైమ్ స్పెండ్ చేస్తున్నారు. తాజాగా ఈ జంట బ్రిస్బేన్‌లోని బ్లూయీస్ వరల్డ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా టేస్టీ లంచ్‌ను ఆస్వాదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను అనుష్క శర్మ ఇన్‌స్టా వేదికగా షేర్ చేసింది. శాండ్‌విచ్, ఫ్రెంచ్ ఫ్రైస్ తింటున్న ఫొటోలను పంచుకుంది. ఈ ఫొటోలకు 'బెస్ట్ డే ఎవర్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఈ ఫొటోల్లో విరుష్క జంట నవ్వులు చిందిస్తూ కనిపించింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న బోర్డర్–గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భారత జట్టు పాల్గొంటోన్న విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో మూడో టెస్టు కోసం భారత్ సన్నాహాలు మొదలుపెట్టింది. అడిలైడ్ డే అండ్ నైట్ టెస్టులో భారీ ఓటమి తర్వాత టీమ్‌ఇండియా సిరీస్‌లో మళ్లీ పుంజుకునేందుకు పట్టుదలతో కనిపిస్తున్నది. బ్రిస్బేన్




వేదికగా ఈనెల 14 నుంచి మొదలయ్యే మూడో టెస్టు కోసం అడిలైడ్‌లో ప్రాక్టీస్ మొదలుపెట్టింది. విరాట్‌కోహ్లీ, యశస్వి జైస్వాల్, కెప్టెన్ రోహిత్‌శర్మ, రిషబ్ పంత్, ఆకాశ్‌దీప్‌సింగ్, యశ్ దయాల్, హర్షిత్‌రానా తదితర ఆటగాళ్లు స్టేడియంలో తీవ్రంగా శ్రమిస్తున్నారు

## గాయత్రి జోడీ నిష్క్రమణ

తొలిఅడుగు :హాంగ్జౌ: ప్రతిష్ఠాత్మక బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్ టోర్నీలో భారత యువ ద్వయం గాయత్రి గోపీచంద్, త్రిసా జాలీ జోడీ పోరాటం ముగిసింది. శుక్రవారం జరిగిన మహిళల డబుల్స్ గ్రూపు–ఏలో గోపీచంద్, త్రిసా ద్వయం 17–21, 13–21తో జపాన్‌కు చెందిన మత్సుయమ, చిహారు జంట చేతిలో ఓడింది. ఇటీవలే సయ్యద్ మోడీ టోర్నీ గెలిచిన జోరు కనిపించిన గాయత్రి, త్రిసా%ొ%ప్రపంచ నంబర్‌ఫోర్ జోడీ నుంచి గట్టి పోటీ ఎదురైంది. వీరి నిష్క్రమణతో భారత పోరు ముగిసింది.

